క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి పరామర్శ



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

చివ్వెంల: సూర్యాపేటకు చెందిన సీనియర్ న్యాయవాది అనుములపురి సైదులు తండ్రి అనుములపురి రాములు ఇటీవల మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబాన్ని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, న్యాయవాదులు మీలా రమేష్, నల్లగుంట్ల అయోధ్య, కాకి రాంరెడ్డి, తల్లమళ్ల హస్సెన్, మోదుగు వెంకట్ రెడ్డి, జి.వెంకటేశ్వర్‌రావు, దపుకు మల్లయ్య, కొంపల్లి లింగయ్య, పిట్టల వెంకటేశ్వర్లు, రెగట్టి లింగయ్య పాల్గొన్నారు.

సూర్యక్షేత్రాన్ని సందర్శించిన జిల్లా అటవీ శాఖ అధికారి



సతీష్‌కుమార్ దంపతులను సన్మానిస్తున్న సూర్యక్షేత్ర నిర్వాహకుడు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రాన్ని బుధవారం జిల్లా అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ) వేమూరి సతీష్‌కుమార్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు కాకులారపు జనార్దన్‌స్వామి వారికి క్షేత్ర విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ కుటుంబ సభ్యులు సూర్యనారాయణస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే క్షేత్ర ఆవరణలోని రామకోటి స్థూపం, కార్యసిద్ధి వీరహనుమాన్ ఆలయాలను కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ నాగారం సెక్షన్ బీట్ అధికారి బోళ్ల మురళి, క్షేత్ర నిర్వాహకుడు బీరవోలు ఇంద్రారెడ్డి, అర్చకులు మిర్యాల రామశర్మ, వేణుగోపాలశర్మ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అర్వపల్లి : మండల పరిధిలోని తుంగగూడెం, కాసర్లపహాడ్, అడివెంల, తిమ్మాపురం, కుంచమర్తి గ్రామాల్లో గురువారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ ఏఈ వాస శ్రీకాంత్ తెలిపారు. ఫీడర్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించే పనులు జరుగుతున్నందున అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

వెంకటేశ్వర్లుకు సన్మానం



గుండె వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, నాయకులు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామానికి చెందిన గుండె వెంకటేశ్వర్లు(జీవీ) నల్లగొండ జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది(జీపీ)గా నియమితులు కావడంతో గ్రామానికి చెందిన జాజిరెడ్డిగూడెం ఉమ్మడి మండల పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి బుధవారం ఆయనను ఘనంగా సన్మానించారు. తమ గ్రామానికి చెందిన న్యాయవాది జీపీగా నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సన్మానించిన వారిలో మందడి పూర్ణచంద్రారెడ్డి, కుక్కడపు సైదులు, కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, గంగదెరి శ్రీనివాస్, సూరారపు రవి, రావుల రామకృష్ణ, గడ్డం సైదులు, వెంకటయ్య, జలంధర్ తదితరులు ఉన్నారు.

ఇన్‌చార్జ్ ఎంఈఓ రాములునాయక్‌కు సన్మానం

నూతనకల్ : సాధారణ బదిలీపై వెళ్లిన ఇన్‌చార్జ్ ఎంఈఓ, పెద నెమిల జిల్లా పరిషత్ ఉన్నత ప్రధానోపాధ్యాయుడు రాములు నాయక్‌కు బుధవారం మండల కేంద్రంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు నాయక్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డి. శివయ్య, ఉపాధ్యాయులు హరికృష్ణ, ఉమారాణి, కవిత, ఉప్పలయ్య, పద్మావతి, మంజుల, సీఆర్పీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

బాధితులకు న్యాయం జరిగేనా..

- ఆత్మకూరులో రోడ్డు విస్తరణకు ఇళ్ల కూల్చివేత
- డబుల్ బెడ్ రూమ్‌ల పేరుతో ఏడాదిగా కాలయాపన
- ప్రభుత్వం మారడంతో ఇళ్ల సంగతేమిటని బాధితుల ఆందోళన



రోడ్డు విస్తరణలో కూలగొడుతున్న ఇల్లు (ఫైల్)

ఆత్మకూరు (ఎస్) : ఆత్మకూరు మండల కేంద్రంలో ఇరుకుగా ఉన్న ప్రధాన రహదారిని గత ప్రభుత్వ హయాంలో విస్తరించారు. ఈ సమయంలో సుమారు 40కి పైగా ఇళ్లను కూల్చి వేయాల్సి వచ్చింది. ఇందులో కొన్ని ఇళ్లను పూర్తిగా, మరికొన్ని ఇళ్లను పాక్షికంగా బాధితులు కోల్పోయారు. అయితే ఇళ్ల కూల్చివేత సమయంలో ప్రభుత్వ నిబంధనలను అనుసరించకుండా పోలీసుల పహారా నడుమ చేపట్టారు. తదనంతరం గతంలో మంత్రిగా పనిచేసిన ప్రస్తుత ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆత్మకూరు రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ ఇచ్చి ఏడాదికి పైగా గడిచినప్పటికీ కార్యరూపం దాల్చలేదు.

ప్రభుత్వం మారడంతో...

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని చేపట్టడంతో ఆత్మకూరులో ఇళ్లు కోల్పోయిన బాధితులు అయోమయంలో పడ్డారు. గత ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా ముందు చూపు లేకుండా తమను రోడ్డుపై వేసిందని, ఏడాదికి పైగా సమయం ఉన్నప్పటికీ హామీని నెరవేర్చకుండా తీవ్రంగా నష్టం చేశారని బాధితులు వాపోతున్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షల ఆర్థికసాయం చేస్తామని తమ మేనిఫెస్టోలో ప్రకటించింది. దీంతో మండల కేంద్రంలో ఇళ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్రూ ఇళ్లు వస్తాయన్న ఆశ లేకుండాపోయింది. ప్రస్తుత ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని, ఇళ్లు కోల్పోయిన వారికి మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని బాధితులు కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



రోడ్డు విస్తరణ పేరుతో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇళ్లను కూలకొట్టారు. ఇల్లు కూలకొట్టడంతో తీవ్ర మనోవేదనకు గురి కావాల్సివచ్చింది. పరిహారం ఇవ్వాలని అధికారుల చుట్టూ, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా పట్టించుకోలేదు. ఇప్పటి ప్రభుత్వమైనా మాకు ఇల్లు మంజూరుచేసి ఆదుకోవాలి.

– కాతోజు శారద

ఉద్యోగులు ఐక్యతతో పనిచేయాలి

- కలెక్టర్ ఎస్. వెంకట్రావు



డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

దురాజ్‌పల్లి : ఉద్యోగులు ఐక్యతగా విధులను బాధ్యతాయుతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో టీఎన్‌జీఓ డైరీ, క్యాలెండర్‌లను అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లాకు అవార్డులు రావడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే జానిమియా, కార్యదర్శి దున్న శ్యామ్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెన్న కేశవస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

సూర్యాపేట రూరల్ : పిల్లలమర్రి చెన్న కేశవస్వామి 120వ అధ్యయన బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని గోకంటి రాజబాబురెడ్డి అన్నారు. బుధవారం పిల్లలమర్రి చెన్నకేశవ ఆలయంలో ఈ నెల 20 నుంచి 25 వరకు జరిగే బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం రథశాలకు ప్రతిష్ఠ కార్యక్రమం చేపట్టారు. రూ. 3.40లక్షల వ్యయంతో రథశాల ప్రహరీ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 20 నుంచి తొలక్కం, అధ్యయన ఉత్సవం ఆరంభం, 21న ప్రబంధ సేవా కాలం, 22న నమ్మాల్వయ పరమపద ఉత్సవం, 23 రాత్రి ఎదుర్కోలు అనంతరం శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి కల్యాణం, 24న రథోత్సవం, 25న ఏకాంత సేవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు హరిప్రసాదరావు, అహల్లాదరావు, కౌన్సిలర్ బచ్చలకూర శ్రీనివాస్, డైరెక్టర్లు కందగట్ల రాంబాబు, చెరుకుపల్లి కృష్ణ, మల్లికార్జున్, కుమ్మరికుంట్ల నాగయ్య, సైదమ్మ, మల్లయ్య, గంటపల శంకర్, గవ్వ వెంకటకృష్ణారెడ్డి, గవ్వ జానకిరెడ్డి, లింగస్వామి, శ్రీనివాస్‌గౌడ్, మహేష్, సైదులు, సయ్యద్ సాదిక్, చందా సైదులు, కోడి నాగరాజు, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యం



తుంగతుర్తి : గురుకుల పాఠశాలలో పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శిలఫలకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మండల పరిధిలోని వెలుగుపల్లి వద్ద కాశీ తండా–పర్సాయపల్లి వరకు రూ.6.07కోట్ల నిధులతో చేపట్టిన రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అదే విధంగా మండల కేంద్రం నుంచి రావులపల్లి ఎక్స్‌రోడ్డు వరకు రూ.20కోట్లతో మంజూరైన రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతు సేవా సహకార సంఘం సొసైటీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో రూ.13.50లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన ల్యాబ్ గదులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ డీఈ పద్మావతి, ఏఈ యుగేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగఢ అనురాధ కిషన్‌రావు, ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, టీపీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రాంమూర్తి, దీప్లా నాయక్, గంగరాజు యాదవ్, రాంబాబు యాదవ్, తీగల గిరిధర్‌రెడ్డి, రేట్నేని శ్రీనివాస్, మార్త కృష్ణమూర్తి పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. బుధవారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం పదహారు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందని తెలిపారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు అందుతాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి విడతలో నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, మూల రవీందర్‌రెడ్డి, రాపాక సోమేష్, లక్ష్మయ్య, జమ్మిలాల్, వీరేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం



నియామకపత్రం అందిస్తున్న రాజమల్లయ్య

భానుపురి : అవినీతి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని ఆప్ జిల్లా అధ్యక్షుడు ఇందారపు రాజమల్లయ్య అన్నారు. బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ ఆదేశాల మేరకు పార్టీ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధిగా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి గ్రామానికి చెందిన దుంపల మురళీధర్ రెడ్డిని నియమిస్తూ జిల్లా పార్టీ కార్యాలయంలో నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి విక్రమెంద్ కుమార్, కోశాధికారి గ్యార అంజయ్య, యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, జాయింట్ సెక్రటరీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కుర్చీల బహూకరణ

తిరుమలగిరి : సీతారాంపురంలోని ప్రేమ సదనం అనాథ వృద్ధాశ్రమానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పద్మారెడ్డి, కార్యదర్శి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌కుమార్, రామచంద్రం, శ్రీనివాస్, గణేష్, సోమేష్, దాత నాగన్న పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారంలో విఫలం



నూతనకల్ : మాట్లాడుతున్న కిషోర్‌కుమార్

నూతనకల్ : రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. శ్రీరాం సాగర్ రెండో దశపై ఆధారపడి పంటలను సాగు చేసుకున్న రైతులకు సాగునీరు అందించకపోవడంతో వరి పంట ఎండిపోతోందని అన్నారు. ప్రభుత్వం పంటలను కాపాడటం కోసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పాలకులు, అధికారులు స్పందించి ప్రజలు, రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్, ఎస్‌ఏ రజాక్, చూడి లింగారెడ్డి, బత్తుల విద్యాసాగర్, గుగులోతు శంకర్ నాయక్, బత్తుల సాయిలుగౌడ్, బత్తుల విజయ్, కొచ్చర్ల బాబు, చూడి లింగారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతు మృతి

మద్దిరాల : ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రైతు రావుల లింగయ్య మృతి చెందాడని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని చిన్ననెమిల గ్రామానికి చెందిన రైతు రావుల లింగయ్య ఈ నెల 7న అర్ధరాత్రి వ్యవసాయ బావి మోటార్‌ను ఆన్‌చేసేందుకు వెళ్లి పాము కాటుకు గురై మృతి చెందాడు. దీంతో మాజీ ఎమ్మెల్యే కిషోర్ బుధవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్, కన్న వీరన్నగౌడ్, రావుల వెంకన్న, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, సుంచు అవిలయ్య, తిరుమలరావు, ఎస్.మల్లయ్య, రావుల సైదులు, యాకయ్య, అర్జున్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యం కోసమే బీసీ మహాపాదయాత్ర



అర్వపల్లిలో పాదయాత్ర చేస్తున్న నాయకులు

అర్వపల్లి : ప్రజా చైతన్యం కోసమే బీసీ మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆలిండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. చట్టసభల్లో బీసీ వాటా సాధనే లక్ష్యంగా 13 రోజులుగా ఆలిండియా ఓబీసీ ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్ర బుధవారం సాయంత్రం అర్వపల్లికి చేరింది. ఈ సందర్భంగా స్థానిక వై జంక్షన్‌లో కరపత్రాలు పంచి పాటలతో ప్రచారం చేసి మాట్లాడారు. చట్టసభల్లో బీసీల వాటా సాధించడం కోసమే మహా పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఐకమత్యంగా పోరాడితేనే చట్టసభల్లో బీసీ వాటా సాధిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరేందర్‌గౌడ్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బి.సిద్ధేశ్వర్, జాక్ వైస్ చైర్మన్లు వెలుగు వనిత, పటేల్ వనజ, అరుణ, బుచ్చిబాబు, విమల, బాలస్వామి, శ్రీను, శ్రీహరి, భిక్షపతి, అజయ్, కుమార్, రాంప్రసాద్, నరహరి, విశ్వపతి, విజయ్‌కుమార్, రమారెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు నూతన సభ్యత్వం



సభ్యత్వాలను అందిస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : కల్లుగీత కార్మికులకు సొసైటీలో సభ్యత్వం ఉంటే ఆ కుటుంబాలకు భరోసా ఉంటుందని కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో కల్లుగీత కార్మిక సహకార సంఘంలో నూతనంగా 43 మందికి సభ్యత్వాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సొసైటీ సభ్యత్వం కలిగిన కల్లుగీత కార్మికుడు ప్రమాదానికి గురైతే ప్రభుత్వం తరఫున ఎక్స్‌గ్రేషియా వస్తుందన్నారు. ప్రతి గీత కార్మికుడు ఈ సభ్యత్వాలు పొంది ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నాగేష్, సొసైటీ అధ్యక్షుడు చవుగాని మల్లయ్య, సంఘం నాయకులు మడ్డి రాములు, బుడిగ సత్తయ్య, బుడిగ సైదులు, మడ్డి మహేష్, కొండ మల్లయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



భానుపురి : సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



తిరుమలగిరిలో పాలాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

భానుపురి : ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని మున్నూరు కాపు సంఘం నాయకుడు పెద్దిరెడ్డి రాజా అన్నారు. మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లల రమేష్ నాయుడు, నిద్ర సంపత్ నాయుడు, రామసాని సుధాకర్, కడియం శ్రీనివాస్, కొత్తపల్లి ప్రసాద్, మట్టపల్లి ప్రసాద్, మిర్యాల కృష్ణమూర్తి, గాలి శ్రీనివాస్ నాయుడు, తోట శంకర్, పిట్టల వెంకన్న పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని మున్నూరు కాపు మహాసభ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి రమేష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మాదంశెట్టి వీరన్న, సూర్యాపేట వైస్ ఎంపీపీ రామస్వామి రమేష్ నాయుడు, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, రమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

తిరుమలగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ఆ సంఘం నాయకులు బుధవారం తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల పేద వైశ్య విద్యార్థుల కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, పట్టణ అధ్యక్షుడు సామ ఆంజనేయులు, తునికాపాటి రాంబాబు, గజ్జి ఉపేందర్, రాపాక సోమేష్, ఇమ్మడి అంజయ్య, సుధాకర్, రమేష్, కృష్ణమూర్తి, భాస్కర్, శేఖర్, సోమనాగయ్య, పందిరి శ్రీను, పాలెపు చంద్రశేఖర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వై.నరేష్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, జమ్మిలాల్, అశోక్‌రెడ్డి, సుంకరి జనార్దన్, జితేందర్, బత్తుల శ్రీను, యాదగిరి, సుధాకర్, ఎండీ.హఫీజ్, రాపాక సోమేష్, కృష్ణ, నాగరాజు, అమరేందర్‌రెడ్డి, వెంకన్న, వంశీ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల మండల మున్నూరు కాపు సంఘం నాయకుడు నల్లగుంట్ల నాగేందర్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం, దుద్దిళ్ల, కొండా సురేఖ, ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జ్యోతుల వెంకన్న, మధు, సతీష్, రామారావు, శ్రీను, రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం



జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ, దాతలు

అర్వపల్లి : పదోతరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని తిమ్మాపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు డి.చాంప్లానాయక్ కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయిగౌతమి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం ఆ పాఠశాల పదోతరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫౌండేషన్ సేవలు అభినందనీయం

విద్యాభివృద్ధికి ఐ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు బుధవారం ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న వ్యవస్థాపకుడు సుతారపు రవీందర్‌ను అభినందించారు. కార్యక్రమంలో సాటిక సుధాకర్, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, మంజుల, ఇందిర, సోమయ్య, ఉమ, ప్రసన్న, రాజ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, లింగస్వామి, సంపత్, వీరప్రసాద్, యోగాచార్య డాక్టర్ పగిళ్ల సైదులు, సుగుణ, ఇందిర, వెంకటేశ్వర్లు మంజుల, మధుసూదన్ రావు, వెంకట్, చంద్రకళ, జలంధర్ పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు ఆలకుంట్ల కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెనుకబడిన వడ్డెర కులస్తులను బీసీ నుంచి తొలగించి ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. రాష్ట్రంలో 40 లక్షలకు పైగా ఉన్న వడ్డెర కులస్తులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

మద్దిరాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ అమీన్‌సింగ్ బుధవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

చివ్వెంల : జి.తిర్మలగిరిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.సంతోష్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం, పల్లె ప్రకృతివనం, జెడ్పీహెచ్‌ఎస్‌లను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ

‘పది’ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



గుండెపురి పాఠశాలలో వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



మద్దిరాల : చిన్ననెమిల పాఠశాలలో వీడ్కోలు సమావేశంలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

తిరుమలగిరి : విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాధికారి ఐ. శాంతయ్య కోరారు. బుధవారం మండల పరిధిలోని గుండెపురి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయుడు ఆనంద్ భాస్కర్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామారావు, ఉపాధ్యాయులు సోమయ్య, లక్ష్మణ్, రవి, మహేష్, స్వరూప పాల్గొన్నారు.

మద్దిరాల : మద్దిరాల మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు బుధవారం వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

గోదావరి జలాల పెంపు

అర్వపల్లి : ప్రస్తుత యాసంగి సీజన్‌కు గాను జిల్లాకు ఇస్తున్న గోదావరి జలాలను బుధవారం పెంచారు. ప్రస్తుతం 1800 క్యూసెక్కుల నీటిని జిల్లాకు విడుదల చేస్తున్నారు. 69,70,71 డీబీఎంల ద్వారా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు ఈ నీటిని పంపిణీ చేస్తున్నట్లు నీటి పారుదల శాఖ డీఈఈ సత్యనారాయణ, ఏఈ అమర్ తెలిపారు. తొలుత జిల్లాకు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి వీటిని క్రమంగా 1800 క్యూసెక్కులకు పెంచారు. రైతులు ఈ నీటిని వృథా చేయకుండా వాడుకోవాలని కోరారు.